

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 97 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 08, మార్చి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్

- మహిళలను గౌరవించలేని ప్రభుత్వాలను చూస్తున్నాం
- మహాత్ములను మించిన శక్తి మహిళలకు మాత్రమే కలదు
- ఆది పరాశక్తి లాంటి మహిమ కలిగిన మహిళలు సమాజాన్ని శాసించగలరు
- ఒకప్పుడు మహిళలు నిండుకుండ లాగా వస్త్రాధారణ కలిగి ఉండేవారు
- ఉద్యోగ ధర్మాన్ని ఉన్నతంగా నిర్వహించేది మహిళా కలెక్టర్లే
- సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర గొప్పది
- ఆకాశమంత పరిజ్ఞానాన్ని సంపాదించడంలో మహిళలే ఉత్తమరాళాలు
- జాతి వివక్షతకు గురవుతూ ఎదుగుదలను చూపిస్తున్నారు
- అణిచివేతలోంచి ఎదుగుదలను చూపించేది ముమ్మాటికి మహిళలే
- మహిళలను అణిచివేయాలనే ఆలోచన మూర్ఖపు స్వభావము

డాక్టర్ బరిగెల శివ



# స్త్రీ శక్తికి.. తిరుగులేదు !

డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

మహిళలను మానసికంగా వేధించాలనే ఆలోచన మూర్ఖులకు మాత్రమే వస్తుందని డాక్టర్ బరిగెల శివ హెచ్చరించారు.స్త్రీ జాతి పై చూపించాల్సిన శ్రద్ధ ఆదరణ దినదినం తగ్గిపోతున్నాయని స్త్రీని గౌరవించుకోలేని స్థితిలోనికి మానవ స్వభావం తేలిపోతుందన్నారు.స్థాయితో పని లేకుండా ఎక్కడ చూసినా మహిళలు వేదన పడుతున్నారని గుర్తు చేశారు.నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా దేశంలో మహిళల పరిస్థితి దయనీయంగా మారిపోతుందని వివరించారు.మహిళలపై అకారణంగా దాడులు,మహిళలపై అకారణంగా వేధింపులు,మహిళలపై అకారణంగా అణిచివేతలు,మహిళలపై అకారణంగా హత్యలు మానభంగాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు.స్త్రీ సమాజం పట్ల అంకితభావంతో పనిచేయాలనుకునే ప్రభుత్వాలు నేటి దినాల్లో పూర్తిగా కరువైపోయాయని పరిస్థితులకు అనుగుణంగా మాత్రమే మహిళలను గౌరవిస్తున్నట్లు నటిస్తున్న ప్రభుత్వాలు మహిళా సంక్షేమాలకు తిరుగులేని సహాయాన్ని అందిస్తామంటూ చేతులెత్తేస్తున్నారని గుర్తు చేశారు.ప్రస్తుత సమాజంలో ప్రతి స్త్రీ ఎంతో దృఢత్వాన్ని కలిగి ఉంటున్నారని అభినందించారు.అన్ని పోటీలను తట్టుకుంటూ స్త్రీలు సమాజంలో నిలదొక్కుకోవడం ఎదగడం అనేది అంతా

- మిగతా 2లో..

## రేవంత్ రెడ్డికి అమెరికాలోని డెలావర్ రాష్ట్ర గవర్నర్ ఆహ్వానం

రేవంత్ రెడ్డిని కలిసిన డెలావర్ గవర్నర్ మాట్ మేయర్

ప్రజాక్షేమం, పాలనా సంస్కరణలపై చర్చ

డెలావర్ రాష్ట్ర పర్యటనకు రావాలని రేవంత్ కు ఆహ్వానం



2

## తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ

ఉత్తర్వులు జారీ చేసిన ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్

ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం

గతంలో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా పని చేసిన ఎర్రబెల్లి స్వర్ణ



6

## జగన్ ను ఎదుర్కోలేక చంద్రబాబు కుట్రపూరిత ఆరోపణలు చేస్తున్నారు: సజ్జల

4

## కూకట్‌పల్లిలో వ్యభిచార ముఠా అరెస్ట్

సుమిత్రనగర్‌లో వ్యభిచార గృహాలపై యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీసుల దాడి

ఇద్దరు నిర్వాహకులు, ఇద్దరు విటుల అరెస్టు

ఇద్దరు మహిళలను ప్రభుత్వ హోమ్ కు తరలింపు



5



## హైదరాబాద్‌లో బీర్ బాటిల్‌లో చేప పిల్ల కలకలం

మల్లాపూర్‌లోని వైన్ షాపులో వెలుగుచూసిన ఘటన

కింగ్‌ఫిషర్ బీరులో చేపను చూసి అవాక్కైన కస్టమర్

నిలదీస్తే దురుసుగా ప్రవర్తించిన షాపు సిబ్బంది

2

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# రేవంత్ రెడ్డికి అమెరికాలోని డెలావర్ రాష్ట్ర గవర్నర్ ఆహ్వానం

**రేవంత్ రెడ్డిని కలిసిన డెలావర్ గవర్నర్ మాట్ మేయర్**
**ప్రజాక్షేమం, పాలనా సంస్కరణలపై చర్చ**
**డెలావర్ రాష్ట్ర పర్యటనకు రావాలని రేవంత్ కు ఆహ్వానం**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

అమెరికాలోని డెలావర్ రాష్ట్ర గవర్నర్ మాట్ మేయర్ హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇరు రాష్ట్రాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, ముఖ్యంగా ఆరోగ్యం, విద్య మరియు సాంకేతిక రంగాలలో పరస్పర సహకారంపై కీలక చర్చలు జరిగాయి. వీరి భేటీలో ప్రజాక్షేమం, పాలనా సంస్కరణలే ప్రధాన ఎజెండాగా నిలిచాయి. డెలావర్ రాష్ట్రంలో తాము విజయవంతంగా అమలు చేసిన పేద, మధ్యతరగతి ప్రజల గృహ నిర్మాణ పథకాలు, రుణమాఫీ కార్యక్రమాల గురించి మాట్ మేయర్ ఈ సందర్భంగా వివరించారు. ముఖ్యంగా అందరికీ నాణ్యమైన వైద్యం అందించే 'యూనివర్సల్ హెల్త్ కేర్' విధానంపై ఇద్దరు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. సాంకేతిక యుగంలో అతి ముఖ్యమైన అంశాలైన సమాచార భద్రత, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగంలో పాటించాల్సిన నిబంధనలపై కూడా ఇరువురు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని, ఇక్కడి మౌలిక సదుపాయాలను అభినందించిన గవర్నర్ మాట్ మేయర్, భవిష్యత్తులో రెండు రాష్ట్రాల మధ్య ఆర్థిక మరియు సాంకేతిక బంధం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఇదే క్రమంలో, తెలంగాణ నుండి ఒక అధికారిక ప్రతినిధుల బృందంతో కలిసి డెలావర్ రాష్ట్ర పర్యటనకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డెలావర్ ఫస్ట్ లేడీ లారెన్ మేయర్‌తో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొని, రెండు రాష్ట్రాల మధ్య కుదుర్చుకోబోయే భవిష్యత్ ఒప్పందాల గురించి ప్రాథమిక చర్చలు జరిపారు.

# అల్లు శిరీష్ వివాహానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

**అల్లు అరవింద్ ఇంట మోగిన పెళ్లి బాజా**
**ప్రేయసి నయనిక మెడలో తాళి కట్టిన అల్లు శిరీష్**
**నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం రేవంత్ రెడ్డి**
**కొల్లూరు ఐనా ఈవెంట్ స్పేస్‌లో ప్రైవేట్‌గా వివాహ వేడుక**
**కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో పెళ్లి**



ప్రముఖ టాలీవుడ్ నిర్మాత అల్లు అరవింద్ ఇంట పెళ్లి సందడి నెలకొంది. అల్లు అరవింద్ చిన్న కుమారుడు, హీరో అల్లు అర్జున్ సోదరుడు అల్లు శిరీష్ ఓ ఇంటివాడయ్యాడు. తన ప్రేయసి నయనికతో శిరీష్ వివాహం ఈ శుక్రవారం (మార్చి 6, 2026) సాయంత్రం కన్నుల పండుగగా జరిగింది. హైదరాబాద్‌లోని కొల్లూరు ఐనా ఈవెంట్ స్పేస్ వేదికగా జరిగిన ఈ వేడుకకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అల్లు శిరీష్, నయనిక జంటకు సీఎం రేవంత్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వధూవరులు, అల్లు అరవింద్, అల్లు అర్జున్‌లతో కలిసి సీఎం ఫోటోలు దిగారు. వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలో సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు, అల్లు కుటుంబ సభ్యులు మాత్రమే పాల్గొన్నారు. గత నాలుగైదుళ్లుగా అల్లు శిరీష్, నయనిక ప్రేమించుకుంటున్నారు. ఫ్యామిలీ ఫంక్షన్లలో ఏర్పడిన వీరి పరిచయం ప్రేమగా మారి, నేడు పెద్దల అంగీకారంతో పెళ్లిపీటలెక్కింది. కాగా, మూడు రోజుల క్రితమే వీరి ప్రీ-వెడ్డింగ్ రిసెప్షన్ హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఆ వేడుకకు సినీ పరిశ్రమకు చెందిన అనేకమంది ప్రముఖులు హాజరుకాగా.. నేడు జరిగిన పెళ్లిని మాత్రం అత్యంత ప్రైవేట్‌గా, సన్నిహితుల సమక్షంలో జరిపించడం విశేషం. ప్రస్తుతం అల్లు వారింట జరిగిన ఈ పెళ్లి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# హైదరాబాద్‌లో బీర్ బాటిల్‌లో చేప పిల్ల కలకలం

**మల్లాపూర్‌లోని వైన్ షాపులో వెలుగుచూసిన ఘటన**
**కింగ్‌ఫిషర్ బీరులో చేపను చూసి అవాక్కైన కస్టమర్**
**నిలదీస్తే దురుసుగా ప్రవర్తించిన షాపు సిబ్బంది**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

హైదరాబాద్‌లో ఓ వింత ఘటన చోటుచేసుకుంది. ఓ వ్యక్తి కొనుగోలు చేసిన బీర్ బాటిల్‌లో ఏకంగా ఓ చేప పిల్ల సజీవంగా ఈదుతూ కనిపించడం కలకలం రేపింది. నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లాపూర్‌లో ఈ సంఘటన వెలుగుచూసింది. వివరాల్లోకి వెళితే.. మల్లాపూర్‌లోని జేపీ వైన్ షాపులో నిన్న ఓ కస్టమర్ కింగ్‌ఫిషర్ లైట్ బీర్ కొనుగోలు చేశాడు. దానిని తాగేందుకు మూత తీయగా, అందులో చిన్న చేప పిల్ల కదులుతూ కనిపించింది. ఊహించని ఈ పరిణామంతో అవాక్కైన అతను, వెంటనే వైన్ షాపు నిర్వాహకుడిని సంప్రదించి విషయం చెప్పాడు. అయితే, షాపు సిబ్బంది బాధ్యతాయుతంగా స్పందించకపోగా, కస్టమర్‌తో దురుసుగా ప్రవర్తించారు. బీర్లను తాము తయారు చేయమని, ఏమైనా ఉంటే నేరుగా కంపెనీని అడగాలంటూ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. వారి తీరుతో అసహనానికి గురైన ఆ కస్టమర్, బీర్ బాటిల్‌లో చేప కదులుతున్న దృశ్యాలను తన ఫోన్‌లో వీడియో తీశారు. అనంతరం దానిని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్‌గా మారింది.

# “స్త్రీ “శక్తికి తిరుగులేదు

మొదటి పేజీ తరువాయి




ఆశ మాసియైన విషయం కాదన్నారు.ఆకాశమంత పరిజ్ఞానాన్ని సంపాదించడంలో మహిళలు ఉత్తమురారులని కితాబిచ్చారు.ఎలాంటి సమస్యల లోనైనా పోరాట పఠిమను కనపరుస్తూ స్వతహాగా సమస్య పరిష్కార మార్గాలను ఏర్పరచుకుంటూ ఎలాంటి సమస్యలనైనా ఎదుర్కోగల శక్తి మహిళల్లోనే ఎక్కువగా ఉంటుందని తెలిపారు.పిరికితనానికి దూరపు బంధువుల్లాగా మహిళలు మాత్రమే జీవించగలరని గుర్తు చేశారు.నేటి దినాలలో మహిళా దినోత్సవాలకు విలువలు లేకుండా చేసేవారు కూడా లేకపోలేదని చెప్పారు.సబలలో సమావేశాలలో మహిళలపై అపారమైన ప్రేమానురాగాలను గౌరవాలను అభిమానాలను చూపిస్తూనే లోలోపల మహిళలపై విచక్షణారహితమైన కుట్రలను అణిచివేతలను కనపరిచే మనుషులు బహు గొప్పవాల్లలాగా తిరుగుతున్నారని ఎద్దేవ చేశారు.మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీ జాతి వైఫల్యాలను కూడా జ్ఞాపకం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.ముఖ్యంగా యువత చెడుమార్గాలను ఎంచుకొని తప్పుడు అలవాట్లకు బానిసలవుతూ సభ్య సమాజం తలదించుకునేలా చేస్తున్నారన్నది గమనించవలసిన అవసరం ఉందన్నారు.స్త్రీ అంటేనే ఒక గొప్ప అనుభూతిని కలిగించే పదమని అలాంటి పదాన్ని శాశ్వతంగా గౌరవించుకోవాల్సిందేనని ఒక్కానించి తెలిపారు.ఎప్పుడూ లేనిది కొత్తగా భర్తలను చంపే రోజుల్లోనికి వచ్చి చేరామని అది ఎంతో బాధాకరమని గుర్తు చేశారు.మహిళలను అగౌరపరచడం మగవారికి తగదని తెలుపుతూ అవసరాలను బట్టి మహిళలను అణిచివేయడం ప్రభుత్వ అధికార కార్యాలయాల్లో లెక్కలేని సందర్భాలను చూస్తున్నామన్నారు.చెప్పుడు మాటలతో చెలరేగిపోయే అధికారులు ఉన్నంతకాలం మహిళల అణిచివేత కొనసాగుతూనే ఉంటుందని పరోక్షపు హెచ్చరికలు జారీ చేశారు. ఏలాంటి పోటీతత్వంలోనైనా మహిళలే విజయం సాధించాలని కోరుకునే మగవాళ్ళు చాలా తక్కువగా ఉంటారని గుర్తు చేశారు.మహిళల్లో, స్త్రీలలో యువతిలలో పేదరికం పెరిగిపోతుందని ముఖ్యంగా గ్రామాలలోనైతే మహిళలు కలో గంజో తాగి బ్రతికే రోజులకు చేరువయ్యారని జాలిపడ్డారు.అందరూ ఆదర్శమూర్తులేనన్నట్టు చెప్పుకుంటూనే కనీసము మహిళలను మాత్రం గౌరవించడం చేతగాని తనంలాగా మారిపోతుందన్నారు.స్త్రీలను ఆట వస్తువు లాగా చూస్తున్న వెధవలు లేకపోలేదని హెచ్చరించారు.సమాజంలో జరుగుతున్న రుగ్మతులను ఎదుర్కొని నిలబడగల శక్తి మహిళ లోకానికి మాత్రమే ఉంటుందని ప్రత్యేకించి అభినందించారు.కుటుంబ భారాన్ని సామాజిక భారాన్ని అత్తింటి అంటరాని భారాన్ని స్త్రీ మాత్రమే మోయగలదని గర్వంగా చెప్పారు.స్త్రీలు ఓపికను చూపించగలరు సహనాన్ని చూపించగలరు ప్రేమను పంచగలరు అదే సందర్భాలలో అదుపు తప్పితే ఎదిరించగలరని సంగతిని గుర్తు చేస్తూ సమస్యలను ఎదుర్కోవాల్సిన సందర్భాలలో ఎదిరించి బుద్ధి చెప్పగలరన్న సంగతిని ఎవరు మరిచిన మగవారు మరువకూడదన్నారు.నేటి దినాలలో యువతయైన విద్యార్థినిలు అదుపుతప్పుతున్నారని ఎక్కడ చూసినా మద్యపానాలకు మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని అలాంటి సంస్కృతిని పూర్తిగా నిర్మించడం కోసం మహిళా శక్తి ఐక్యతను ప్రదర్శించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.కాలం మారుతున్న కొద్ది మహిళల్లో మార్పులు సంభవిస్తున్నాయని మగవారికన్నా ఎక్కువగా నీతిని ప్రదర్శించేది మహిళలేనంటూ అభినందించారు.మహిళలను మించిన శక్తి లేదు మహిళలకు మించిన మానవత్వం లేదంటూ మహిళా శక్తి పై తన వ్యక్తిగత స్వభావాన్ని,అభిప్రాయాన్ని తెలియజేశారు.ఎదురుదెబ్బలను ఎదురుదాడులను తట్టుకునే నిలబడగల శక్తి పరురాలులు మహిళా మణులేనన్నారు.పేదలైన మహిళలను ఆదుకోవడం కోసం ప్రభుత్వాలు సహాయపడడం అనేది ఎప్పుడో మర్చిపోయారని ఆడంబరాల కోసం ఆర్భాటాల కోసం ప్రయాసపరుడు మినహాయిస్తే మహిళలను శక్తివంతంగా ఎదిగింప చేయడం కోసం కృషి చేయాల్సిన ప్రభుత్వాలు మహిళా సంక్షేమాల అభివృద్ధికి నిధుల కేటాయించడం కోసం మనసు ఒప్పడం లేదన్నారు.స్త్రీ జాతిపై జరుగుతున్న బలవంతపు దాడులను, బలవంతపు అరాచకాలను, బలవంతపు రేపులను, బలవంతపు ఆధిపత్యాలను నిర్మూలించడం కోసం ప్రభుత్వాలు ప్రత్యేకమైన రక్షణ చర్యలను ఏర్పాటు చేయాలని కోరారు.సమాజపరంగా చూసిన చట్టపరంగా చూసిన న్యాయస్థానాలపరంగా చూసిన మహిళలకు ప్రత్యేకమైన హక్కులు కల్పించబడ్డాయని మహిళల మానప్రాణ రక్షణ కోసం ప్రత్యేకమైన చట్టాలు ఉన్నాయని అయినప్పటికీ మహిళలపై జరుగుతున్న ఘోరమైన అఘాయిత్యాలు దినదినానికి పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదన్నారు.మానవ మృగాల చేతుల్లో బలైపోతున్న మహిళలను రక్షించుకోవాల్సిన బాధ్యత బాధ్యతయుతమైన ప్రతి పౌరుని పై ప్రతి ప్రభుత్వం పై ప్రతి వ్యవస్థ పై ప్రతి అధికారిపై ఉంటుందని గుర్తు చేశారు.సమాజంలో ఏ స్త్రీని గౌరవించిన మన కుటుంబ సభ్యులను గౌరవించుకున్నట్లేనని గుర్తుంచుకోవాలన్నారు.ఏ స్త్రీని అపహస్యం చేసిన అవమానించిన మన కుటుంబ సభ్యుల్లోని స్త్రీలను అదే దృక్పథంతో చూసినవాళ్ళంగా భావించాల్సి ఉంటుందని గుర్తు చేశారు.ఝాన్సీ లక్ష్మీబాయి రాణి రుద్రమదేవి లాంటి మహిళలు మన సమాజంలో ఎంతో ముందడుగు వేస్తున్నారని మదర్ తెరిస్సా లాంటి సేవ మూర్తిలు మన మధ్యలోనే ఉన్నారని గుర్తెరుగుతూ మహిళలను గౌరవించుకుంటూ స్త్రీలను సన్మానించుకుంటూ విద్యార్థినీలను సన్మార్గంలో నడిపించుకుంటూ సమ సమాజ నిర్మాణం కోసం జాతి బిడ్డలంగా పవిత్రతను కనపరచాలని దానికోసం ఎంతో ప్రయాసపడాలని కోరినారు.స్త్రీలను గాని యువతను గాని మహిళలను గాని రక్షించాల్సిన పూర్తి బాధ్యత ప్రభుత్వాలపైనే ఉందన్నారు.

# అన్నయ్య చిరంజీవికి అభినందనలు తెలిపిన పవన్ కల్యాణ్

**మెగాస్టార్ చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ అవార్డు దక్కడంపై సంతోషం**
**అన్నయ్య ప్రస్థానం అందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడిన వైనం**
**కమల్ హాసన్, జయసుధ సహా అవార్డు గ్రహీతలందరికీ అభినందనలు**
**సినీ రంగానికి వారు చేసిన సేవలు ఎంతో విలువైనవని ప్రశంస**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన చలన చిత్ర అవార్డుల్లో మెగాస్టార్ చిరంజీవికి ప్రతిష్ఠాత్మక 'ఎన్టీఆర్ జాతీయ పురస్కారం' దక్కడం పట్ల ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తన సోదరుడు చిరంజీవికి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. తెలుగు సినీ పరిశ్రమలో అన్నయ్య చిరంజీవి ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పవన్ కొనియాడారు. చిరంజీవితో పాటు వివిధ విభాగాల్లో పురస్కారాలకు ఎంపికైన సినీ ప్రముఖులకు కూడా పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. పైడి జైరాజ్, బి.ఎన్.రెడ్డి, నాగిరెడ్డి-చక్రపాణి, టీఎల్ కాంతారావు, రఘుపతి వెంకయ్య, సి.నారాయణరెడ్డి, అక్కినేని నాగేశ్వరరావు గార్ల పేరిట ఉన్న పురస్కారాలకు ఎంపికైన కమల్ హాసన్, సింగీతం శ్రీనివాసరావు, అశ్వినీదత్, ఆర్.నారాయణమూర్తి, రమేశ్ ప్రసాద్, సుద్దాల అశోక్ తేజ, జయసుధలకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ పురస్కారాలకు ఎంపికైన వారంతా చిత్ర పరిశ్రమకు అందించిన సేవలు ఎంతో విలువైనవని పవన్ పేర్కొన్నారు. అలాగే గద్దర్ పురస్కారాలకు ఎంపికైన వారికి కూడా పవన్ కల్యాణ్ తన అభినందనలు తెలియజేశారు.

# నాగబాబు సమక్షంలో జనసేనలో చేరిన పారిశ్రామికవేత్త రఘురామచౌదరి

**జనసేనలో చేరిన పూతలపట్టుకు చెందిన సిద్ధార్థ్ ఆగ్రో ప్రాసెసింగ్ యజమాని**
**పవన్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానన్న చౌదరి**
**అందరినీ సమన్వయం చేసుకుని పార్టీని బలోపేతం చేస్తానని వెల్లడి**

విజయవాడ, జై భీమ్ న్యూస్

చిత్తూరు జిల్లా రాజకీయాల్లో ఒక ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. పూతలపట్టు నియోజకవర్గానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, సిద్ధార్థ్ ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్ అధినేత గుర్రం రఘురామచౌదరి అధికారికంగా జనసేన పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పీఏసీ సభ్యుడు కొణిదెల నాగబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్ళూరి ఆయనకు జనసేన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఐటీ కో-ఆర్డినేటర్ ఉయ్యాల శ్రీనివాస్, చిరంజీవి యువత అధ్యక్షుడు పూల ప్రభాకర్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘురామచౌదరి మాట్లాడుతూ... పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆశయాలకు అనుగుణంగా, పార్టీ విధివిధానాలకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. పూతలపట్టు నియోజకవర్గంతో పాటు చిత్తూరు పార్లమెంటు స్థానం పరిధిలో జనసేనను బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ శ్రమిస్తానని తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా మామిడి గుజ్జు (మ్ఖఅస్త్రశ్ీాబశ్రీజూ) పరిశ్రమ ద్వారా జిల్లా వ్యాప్తంగా వేలాది మంది రైతులకు అండగా నిలుస్తున్న రఘురామచౌదరి, ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడంపై స్థానిక రైతులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రఘురామచౌదరి వంటి బలమైన ఆర్థిక నేపథ్యం, సామాజిక వర్గ మద్దతు ఉన్న నేత చేరికతో చిత్తూరు జిల్లాలో జనసేన మరింత పుంజుకునే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# జగన్ మద్య నిషేధం హామీ వెనుక కథ వేరే ఉంది: లోకేశ్

**ప్రజలను వంచించడానికే ఆ హామీ అన్న లోకేశ్**
**ప్రతి నెల రూ. 100 కోట్ల ముడుపులు అందాయని ట్వీట్**
**రూ. 3,500 కోట్ల లాండరింగ్ జరిగిందన్న లోకేశ్**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా విరుచుకుపడ్డారు. 2019 ఎన్నికల సమయంలో జగన్ ఇచ్చిన 'మద్య నిషేధం' హామీ వెనుక అసలు కథ వేరే ఉందని, ఆ హామీ కేవలం ప్రజలను వంచించడానికేనని లోకేశ్ ఆరోపించారు. ఒక ప్రముఖ ఆంగ్ల పత్రికలో వచ్చిన కథనాన్ని ఆధారంగా చేసుకుని, గత ఐదేళ్లలో జరిగిన అవినీతి చిట్టాను ఆయన బయటపెట్టారు. ఈ మేరకు జాతీయ మీడియాలో వచ్చిన కథనాల క్లిప్పింగ్ లను కూడా లోకేశ్ తన ట్వీట్ లో పంచుకున్నారు. మద్యం వ్యాపారం ద్వారా ప్రతి నెలా సుమారు వంద కోట్ల రూపాయల మేర ముడుపులు అందాయని, మొత్తంగా 3,500 కోట్ల రూపాయల మేర మనీ లాండరింగ్ జరిగిందని లోకేశ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇప్పటికే 1,048 కోట్ల రూపాయల నగదు లావాదేవీల జాడను వెలికితీసిందని గుర్తుచేశారు. ఒకవైపు ముఖ్యమంత్రి హోదాలో జగన్ మద్య నిషేధం గురించి ప్రసంగాలు చేస్తుంటే, మరోవైపు ఆయన అనుచరులు అక్రమ మద్యం ద్వారా వేల కోట్లు గడించారని మండిపడ్డారు. ఈ క్రమంలో వేలాది పేద కుటుంబాలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా చితికిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ ప్రజలకు ఈ దోపిడీపై సమాధానం చెబుతారా? లేక మౌనంగా ఉండిపోతారా? అంటూ జగన్‌కు లోకేశ్ సూటి ప్రశ్న సంధించారు.

# అసెంబ్లీలో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారు: వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి

**అసెంబ్లీలో కూటమి ప్రభుత్వం కాకి లెక్కలు చెబుతోందన్న తాటిపర్తి**
**తిరుమల పవిత్రతను రాజకీయాల కోసం వాడుకుంటున్నారని మండిపాటు**

విజయవాడ, జై భీమ్ న్యూస్

అసెంబ్లీలో కూటమి ప్రభుత్వం వాస్తవ విరుద్ధమైన 'కాకి లెక్కలు' చెబుతూ కాలయాపన చేస్తోందని వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మండిపడ్డారు. వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేయమంటే, కూటమి నేతలు 'సూపర్ స్కామ్'లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదిక ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిందని పేర్కొన్నారు. అసెంబ్లీలో అధికార పార్టీ సభ్యులు మత విద్వేషాలను రెచ్చగొట్టేలా మాట్లాడటం దురదృష్టకరమని, అటు మండలి చైర్మన్‌ను మతం పేరుతో అవమానించడం అత్యంత హేయమైన చర్య అని ధ్వజమెత్తారు. లడ్డూ ప్రసాదంపై చర్చ జరిగితే తమ తప్పులు బయటపడతాయనే భయంతోనే ప్రభుత్వం విష ప్రచారం చేస్తోందని విమర్శించారు. తిరుమల పవిత్రతను రాజకీయాల కోసం వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ గురించి అడిగితే మంత్రి లోకేశ్ కేవలం తేదీలు మారుస్తూ యువతను వంచిస్తున్నారని, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు.

# కాకతీయ యూనివర్సిటీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక





### శుభ్రత, ఫర్నిచర్ సరిచేతలు, క్లీనింగ్ కార్యక్రమాలు

(కేయూ జై భీమ్ న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 10 రోజుల "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో రెండవ రోజులో భాగంగా కాకతీయ యూనివర్సిటీలోని వివిధ కళాశాలలు, విభాగాలు మరియు కార్యాలయాలలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు చేపట్టినట్లు, విభాగాల్లో ఉన్న అనవసర మెటీరియల్ ను సేకరించినట్లు, విభాగ ల ప్రధాన ద్వారాలను శుభ్రం చేపెంచినట్లు, చిన్న పాటి వ్యయం తో తరగతుల లో ఫర్నిచర్ ను ఉపయోగం లోనికి తీసుకోని వచ్చినట్లు, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విభాగాల పరిసరాలు, కార్యాలయాలు, ల్యాబొరేటరీలు శుభ్రపరిచడంతో పాటు ఫర్నిచర్ అమరికలను సక్రమంగా నిర్వహించారు. అలాగే తదుపరి కార్యక్రమాలలో భాగంగా యూనివర్సిటీ క్యాంపస్‌లోని కార్యాలయాలు, విభాగాలు, హాస్టళ్లలో కుడా నీటి వసతి, సంబంధిత ట్యాంక్ లు కుడా క్లీనింగ్ చేస్తునట్లు, విస్తృతంగా శుభ్రత కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు, ఫైల్స్ నిర్వహణ, ల్యాబొరేటరీల సక్రమ నిర్వహణ వంటి అంశాలను కూడా "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కింద అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు సిబ్బందికి సర్క్యులర్ల రూపంలో కార్యాచరణ ప్రణాళికను ప్రతి రోజు వాట్స్ అప్ గ్రూప్ లలో పంపుతునట్లు, పని ముందు, పని తరువాత ఫోటో ల సేకరణ కు ఆదేశించినట్లు రిజిస్ట్రార్ తెలిపారు.

## విద్య ద్వారానే మహిళా సాధికారత సిరిసిల్ల ప్రియాంక : సివిల్ జడ్జి






(హనుమకొండ జై భీమ్ న్యూస్)

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హనుమమకొండలో మహిళా సాధికారత విభాగం మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగింది. సభకు అధ్యక్షత వహించిన లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ, అందరూ బాగా చదువుకొని ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు. ముఖ్య అతిథి సిరిసిల్ల ప్రియాంక మూడవ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ హనుమకొండ మాట్లాడుతూ, అమ్మాయిలు బాల్యవివాహాలు చేసుకోవద్దని సూచించి, ఏ సమస్య వచ్చినా ధైర్యంగా ఎదుర్కోవాలని, ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానిని సాధించేందుకు కృషి చేయాలని, విద్య ద్వారానే మహిళా సాధికారత చేకూరుతుందని అన్నారు. విశిష్ట అతిథి కే. రవి అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, హనుమకొండ, మహిళలు పురుషులతో సమానంగా ఎదుగుతున్నప్పటికీ, కొన్ని రంగాలలో పురుషుల కంటే స్త్రీలే ముందంజలో ఉన్నారని అన్నారు. గౌరవ అతిథి ఎం కవిత, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ హనుమకొండ మాట్లాడుతూ స్త్రీ బాగుంటే కుటుంబం బాగుంటుంది, కుటుంబం బాగుంటే సమాజం బాగుంటుందని, కుటుంబ విలువల ప్రాధాన్యతను వివరించారు. గౌరవ అతిథి సోనీ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుబేదారి మాట్లాడుతూ మహిళలు రాజకీయ, సాంస్కృతిక, విద్యా రంగాలలో రాణిస్తున్నారని, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని అన్నారు. తదనంతరం అతిథులను, మహిళా అధ్యాపకులను, మహిళా బోధనేతర సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. జి. సుహాసిని, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డా. పి. అరుణ, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారులు ఈ. కవిత, రామా రత్నమాల, డా. వి. మమత, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొని విజయవంతం చేశారు.

## కేయూలో రసాయన శాస్త్రంలో డాక్టరేట్

(కేయూ జై భీమ్ న్యూస్)



కాకతీయ విశ్వవిద్యాలయ రసాయన శాస్త్ర విభాగ పరిశోధక విద్యార్థి పార్థసారధి వై కు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు, డాక్టర్ పార్థసారధి వై "సింతేసిస్ అఫ్ 1,4 -- డిసబుష్టిట్యూటెడ్ 1,2,3- ట్రయజాల్స్ అండ్ ఇవాల్యుయేషన్ అఫ్ తీయిర్ బయాలజికల్ ఆక్టివిటీ " అనే అంశం పై విభాగ ఆచార్యులు ఆచార్య టి. సవితా జ్యోత్స్న పర్యవేక్షణలో పూర్తి చేసినట్లు, డాక్టర్ పార్థసారధి వై ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రం లోని దేవనాగరీ లోని "అనుభవ మంటప ఇండిపెండెంట్ పి.యు కాలేజీ" లో రసాయన శాస్త్ర విభాగం లో సీనియర్ టీచర్ గా పని చేస్తున్నారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ పార్థసారధి వై ని అబినందించారు.

## కాకతీయ యూనివర్సిటీ విద్యా కళాశాలలో మహిళా దినోత్సవం



(కేయూ జై భీమ్ న్యూస్)

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు కాకతీయ యూనివర్సిటీ విద్యా కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించిన విద్యా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నల్లాని శ్రీనివాస్. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు మరియు మహిళా సిబ్బంది అందరికీ శాల్వాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ విద్యా కళాశాల విద్యావిభాగం అధిపతి, ప్రిన్సిపాల్ డాక్టర్ నల్లాని శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, మహిళలు తమ హక్కుల గురించి అవగాహన పెంపొందించుకొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. మహిళా సమాజ నిర్మాణంలో వారి పాత్ర అపారమని,లింగ సమానత్వం సాధించడం సమాజ పురోగతికి ఎంతో అవసరమని ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు మహిళల త్యాగాలను, వారి కృషిని గుర్తు చేసుకునే ముఖ్యమైన రోజు అని తెలిపారు. మహిళలకు సమాన అవకాశాలు, హక్కులు మరియు రక్షణ కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అందరూ కలిసి మెలిసి ఉండి ఈ విద్యా కళాశాలకు పూర్వవైభము, మంచి పేరు తీసుకొస్తున్నందుకు ధన్యవాదములు, మరియు మహిళా ఉపాధ్యాయులతో పాటు ఇతర ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు అమూల్యమైన సామాజిక అంశాలపై మంచి సూచనలు, సలహాలు ఇవ్వాలని మరియు ఈ విద్యా కళాశాలకు ప్రతి ఒక్కరూ కష్టపడతానే విద్యార్థులకు మరియు కళాశాలకు మంచి గుర్తింపుతో పాటు మనకు కూడా మంచి గుర్తింపు వస్తుందనే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షమీమ్ సుల్తానా, డాక్టర్ ఎస్.ఎస్. స్వర్ణలత, పి. శ్రీదేవి, డాక్టర్ డి. కళ్యాణి, జి. అపర్ణ దేవి, బి. సునీత, ఏ. లావణ్య, డాక్టర్ వేణుమాధవ్, డాక్టర్ మాణిక్యం, డాక్టర్ బండి వేణు, ఎం. మనోహర్ (మనీ), కె. శ్రీనివాస్, పి. లక్ష్మయ్య విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



(వరంగల్ జై భీమ్ న్యూస్)

ఈరోజు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరంగల్ రీజినల్ ఆఫీస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉమెన్స్ డే జరుపుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ ,కమలాకర్ గంటి మరియు అడిషనల్ పిడి రేణుక డి పి ఎం అనిత ఎల్ డి ఎం హవేలీరాజు, కాకతీయ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందిన ఐ.రమాదేవి పాల్గొన్నారు. డాక్టర్ రమాదేవి, మరికొంత మంది మహిళలను ఈ కార్యక్రమంలో సన్మానించడం జరిగింది, అంగవైకల్యము ఉన్న కూడాను డాక్టర్ రమాదేవి ఉన్నత చదువులు చదివి ,వైకల్యాన్ని జయించారు. కాకతీయ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ సంపాదించడం జరిగిందని, ఆమె పారా త్రో బాల్ గేమ్ లో అంతర్జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్స్ సాధించడం జరిగింది అని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ సత్కరించారు .డాక్టర్ రమాదేవి ఇటు చదువులోనూ మరియు స్పోర్ట్స్ లోనూ ముందుండి చాలా పథకాలు సాధించాలని అన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మహిళా పారిశ్రామిక వేత్తలు మరియు మహిళా శాఖ అధికారులు మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు సిబ్బంది సుమలత , శాంతి , అపరాజిత ప్రీతి ,జీవన్ ,విజయ్ ,ఇతర బ్యాంకు సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## "విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థిని అయినందుకు గర్వంగా భావిస్తున్నాను"



(కేయూ జై భీమ్ న్యూస్)

"విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థిని అయినందుకు గర్వంగా భావిస్తున్నాను" అని కాకతీయ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన 2020 సంవత్సర పూర్వ విద్యార్థిని, ప్రస్తుతం హైదరాబాద్‌లోని ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో నెట్‌వర్క్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న, చి. దివ్య పేర్కొన్నారు. "కెరీర్ గైడెన్స్ సెషన్ -- జర్నీ ఫ్రమ్ ఛ్ ర్ టూ నెట్వర్క్ ఇంజనీర్ అండ్ ఒప్పోర్త్యూనిటీస్ ఇన్ ది నెటవర్కింగ్ ఫీల్డ్ " అనే అంశంపై ఎం.సి.ఎ. నాల్గవ సెమిస్టర్ విద్యార్థులతో నిర్వహించిన కెరీర్ మార్గదర్శక కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మనం అభ్యసించిన డిగ్రీతో పాటు ఇతర అనుబంధ కోర్సులు, నైపుణ్యాలు ఉద్యోగ అన్వేషణలో ఎంతో తెలిపారు. కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా సంబంధిత సబ్జెక్టులపై దృష్టి పెట్టాలని, ప్రస్తుతం జాబ్ మార్కెట్ ప్రాక్టికల్ నైపుణ్యాలను కోరుకుంటుందని అన్నారు. ఐటీ రంగంలో నెట్‌వర్కింగ్ విభాగానికి పెరుగుతున్న డిమాండ్ ఉందని, నెట్‌వర్క్ ఇంజినీర్, సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ నెట్‌వర్కింగ్ వంటి విభిన్న కెరీర్ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. అలాగే ఈ రంగంలో ప్రవేశించేందుకు అవసరమైన నైపుణ్యాలు, ప్రాక్టికల్ లెర్నింగ్ ప్రాముఖ్యతతో పాటు సీసీనాప్ , సీసీనాప్ వంటి అంతర్జాతీయ సర్టిఫికేషన్ల ప్రాధాన్యతను వివరించారు. యువత కొత్త టెక్నాలజీలను నేర్చుకొని నెట్‌వర్కింగ్ రంగంలో మంచి కెరీర్ నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు లేవనెత్తిన సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. విభాగాధిపతి డాక్టర్ బి. రమ మాట్లాడుతూ, ఐటీ రంగ నిపుణులు, పూర్వ విద్యార్థులు, వ్యక్తిత్వ వికాస నిపుణులను అవకాశాలను బట్టి విభాగానికి ఆహ్వానించి విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవ సంబరాల సంవత్సరం లో బాగంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి ఛ్ . నీలిమా, డాక్టర్ సలోని ఫాతిమా తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం





వరంగల్, 7 మార్చి 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)

ఆటో డ్రైవర్ల కళ్ల ఆరోగ్యం మెరుగుపరచడం, రోడ్డు భద్రతను బలోపేతం చేయడం లక్ష్యంగా వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శనివారం (07-03-2026) ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 35 మంది ఆటో డ్రైవర్లు పాల్గొని నిపుణుల చేత కంటి పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షల అనంతరం కంటి చూపులో లోపాలు గుర్తించిన డ్రైవర్లకు అవసరమైన కళ్లజోడులను గౌరవ అడిషనల్ డీసీపీ ట్రాఫిక్ రాయల ప్రభాకర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఏసీపీ ట్రాఫిక్ టి. సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కాజీపేట ట్రాఫిక్ సీఐలు వెంకన్న, సుజాత మరియు ట్రాఫిక్ సిబ్బంది ఈ శిబిరంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శిబిరంలో భాగంగా డ్రైవర్లకు కళ్ల ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పిస్తూ, నిరంతర కంటి పరీక్షల అవసరాన్ని వివరించారు. వాహనం నడిపే ప్రతి డ్రైవర్‌కు స్పష్టమైన చూపు అత్యంత ముఖ్యమని, చిన్నపాటి చూపు లోపం కూడా ప్రమాదాలకు దారితీయవచ్చని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో డ్రైవర్ల ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. వాహనదారుల భద్రత దృష్ట్యా ఇటువంటి ఆరోగ్య శిబిరాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా ఆటో డ్రైవర్లలో కళ్ల ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించడంతో పాటు అవసరమైన వారికి కళ్లజోడులు అందించడం ద్వారా రోడ్డు భద్రతకు తోడ్పాటు అందించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# వర్ధన్నపేటలో గాయత్రి కిరాణా దుకాణంపై ఫుడ్ సేఫ్టీఅధికారుల దాడి..!

**నువ్వుల బస్తాలో పురుగులు గుర్తింపు గడువు ముగిసిన సరుకుల విక్రయాలపై అనుమానం. నమూనాలు సీజ్ చేసి ల్యాబ్‌కు పంపిన అధికారులు.**

ఫలితాల తర్వాత కఠిన చర్యలు హెచ్చరిక

**మార్చి 07 జైభీమ్ ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట)**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఉన్న గాయత్రి కిరాణా ఓ జనరల్ స్టోర్‌పై ఆహార భద్రత శాఖ అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్నారనే నమ్మదగిన సమాచారం నేపథ్యంలో ఆహార భద్రత పరిశీలన అధికారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో బృందం ఈ దాడులు చేపట్టింది. దుకాణంలో నిల్వ ఉంచిన వివిధ రకాల ఆహార పదార్థాలను అధికారులు పరిశీలించగా, ముఖ్యంగా నువ్వుల బస్తాలో ఉండలు, నులి పురుగులు కనిపించడం కలకలం రేపింది. వినియోగదారుల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి ఇలాంటి నాణ్యత లేని సరుకులు విక్రయించడం తీవ్ర నిర్లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా ఉన్న ఆహార పదార్థాల నమూనాలను అధికారులు సేకరించి, పరీక్షల కోసం హైదరాబాద్‌లోని ఆహార భద్రత పరిశీలన ప్రయోగశాలకు పంపించారు. ఈ పరీక్షల ఫలితాలు రావడానికి సుమారు 20 రోజులు సమయం పడుతుందని తెలిపారు. ల్యాబ్ నివేదిక వచ్చిన అనంతరం నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే కిరాణా షాపు నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆహార భద్రత అధికారి కృష్ణమూర్తి హెచ్చరించారు. అదే సమయంలో పట్టణంలోని ఇతర వ్యాపారులు కూడా ఆహార భద్రత నిబంధనలు కచ్చితంగా పాటించాలని, లేదంటే తనిఖీలు మరింత కఠినంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. సోషల్ మీడియా గమనిక: పురుగులతో నిండిన నువ్వులు... గడువు ముగిసిన సరుకులు... వినియోగదారుల ఆరోగ్యం ఎవరి బాధ్యత? వర్ధన్నపేటలో ఫుడ్ సేఫ్టీ దాడులు చర్చనీయాంశం అయ్యాయి.




## పాథ్‌ఫైండర్ హై స్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**మహిళల గొప్పతనాన్ని స్మరించిన విద్యార్థులు. మహిళా తల్లులకు సత్కారం**

**మార్చి 07 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట)**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాథ్‌ఫైండర్ హై స్కూల్‌లో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని మహిళల గొప్పతనాన్ని స్మరించుకున్నారు. కార్యక్రమం ప్రారంభంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యండి సుభానోద్దీన్ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని, ప్రతి మహిళను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. విద్య, విజ్ఞానం, క్రీడలు, సాంకేతికత వంటి అనేక రంగాల్లో మహిళలు విశేష విజయాలు సాధిస్తూ సమాజ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మహిళా సాధికారతపై ప్రసంగాలు, పాటలు, నృత్యాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు. కొంతమంది విద్యార్థులు ప్రముఖ మహిళల జీవిత గాథలను వివరించి విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. అదేవిధంగా తల్లిదండ్రుల్లోని తల్లులను ప్రత్యేకంగా ఆహ్వానించి వారికి సత్కారం నిర్వహించారు. వారి సేవలను, త్యాగాలను గుర్తిస్తూ పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలియజేసింది. మహిళలకు సమాన హక్కులు, అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిస్తూ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్‌ల పంపిణీ

**హెల్పింగ్ హ్యాండ్స్ ఫర్ పూర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కంపాస్ బాక్స్, పెన్నుల అందజేత. -100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ప్రధానోపాధ్యాయుల సూచన**

**మార్చి 07 జైభీమ్ ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట)**




పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల సందర్భంగా ఉపయోగపడే విధంగా పరీక్ష కిట్‌లను అందజేశారు. హెల్పింగ్ హ్యాండ్స్ ఫర్ పూర్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు కంపాస్ బాక్స్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధి కార్తీక్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు విద్యా సదుపాయాలు కల్పించడంలో తమ సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ కాయిత శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు అందించిన పరీక్ష కిట్‌లను సద్వినియోగం చేసుకుని పది తరగతి పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాల ప్రతిష్ఠను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధికారి మనుజేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు రమణరావు, అశోక్, కె. కుమారస్వామి, రాజేశ్వర్ రావు, దేవయ్య, నర్సింగరావు, వెంకన్న, రోహిణిదేవి, రజని ప్రియదర్శిని, కళ్యాణి, సునీత, మంజు సుప్రియ, జయంజలి, సుధ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : ఎస్ఎఫ్ఐ,ఐద్వా



**జులైవాడ జై భీమ్ న్యూస్:-**

శనివారం ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో జులైవాడలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఐద్వా హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి హనుమకొండ జిల్లా కార్యదర్శి దీప మాట్లాడుతూ మహిళలు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకొని అన్ని రంగాలలో ముందుకు రావాలని అలాగే మహిళలపై జరిగే హింసకు వ్యతిరేకంగా పోరాడాలని కేంద్ర ప్రభుత్వం మహిళా రక్షణకై పటిష్టమైన చట్టాలను తీసుకురావాలని అలాగే అన్ని రద్దీ ప్రాంతాల్లో షీ టీములను పెంచి పోలీసు వారు పర్యవేక్షించాలని కోరారు. అనంతరం ఎస్ డబ్ల్యు ఓ జ్యోతి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు స్టాలిన్ సహాయ కార్యదర్శి జస్వంత్. విజయ్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## నారాయణ పాఠశాలలో ఘనంగా ఈ-కిడ్స్ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్



**కాజీపేట, 07 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాజీపేటలో ఉన్న నారాయణ పాఠశాలలో ప్రీ-ప్రైమరీ విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ-కిడ్స్ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను స్వయంగా తమ తల్లిదండ్రుల సమక్షంలో వివరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి నారాయణ కేంద్ర అధ్యయన అభివృద్ధి విభాగానికి చెందిన సంగీత మరియు వరంగల్ జోనల్ డీజీఎం రిజ్వానా ఇమ్రాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీజీఎం మాట్లాడుతూ, ప్రీ-ప్రైమరీ స్థాయి నుంచే విద్యార్థులు తమ అభ్యాసాన్ని స్పష్టంగా వ్యక్తపరచడం ద్వారా ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని తెలిపారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు అభివృద్ధి చెందేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని అన్నారు. కాన్ఫరెన్స్‌లో భాగంగా చిన్నారులు తమ విద్యా పురోగతి, ప్రాజెక్టులు, తరగతి కార్యకలాపాలు మరియు పాఠశాలలో చేపట్టిన అభ్యాస విధానాలను తల్లిదండ్రులకు వివరించారు. పిల్లల ప్రగతిని ప్రత్యక్షంగా గమనించిన తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తేజావత్ అనిత, జోనల్ కోఆర్డినేటర్లు ఆకుల సాయికృష్ణ, శ్యామల, శిరీష, అకడమిక్ డీన్ బండి రాకేష్, వి.పీలు అనూష, మౌనిక, ఏ.ఓ. గుంపుల చేరాలు తదితరులు పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపింది.

## శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు ఘన సన్మానం



**హన్మకొండ, 07 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

హసన్ పర్తి మండల కేంద్రంలోని శ్రీ శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి దేవస్థానంను దర్శించేందుకు విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్కు దేవస్థానం ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేవస్థానం డైరెక్టర్ వీసం రవీందర్ రెడ్డి ఆయనను శాలువాతో సన్మానించారు. అనంతరం 55వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అటికం రవీందర్, పోరెడ్డి శ్రీనివాసురెడ్డి పూల బొకేతో ఆహ్వానించారు. అదేవిధంగా హన్మకొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ కన్వీనర్ సంగాల విక్టరీబాబును దేవస్థానం డైరెక్టర్లు వీసం రవీందర్ రెడ్డి, చాగంటి సదానందం, గందె సునీల్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి రజినికుమార్, 66వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, మాజీ ఎంపీపీ బండ రత్నాకర్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ చింతల లక్ష్మణ్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ 55వ డివిజన్ బీసీ విభాగం అధ్యక్షుడు బేతెల్లి యాకయ్య, యూత్ అధ్యక్షుడు గుంజ సాయికుమార్, నాయకులు కొడారి కుమార్, ఎర్రగట్టు గుట్ట డైరెక్టర్ అటికం శ్రవణ్, కాగిత రఘువీర్ రెడ్డి, చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, నద్దునూరి నాగరాజ్, గిన్నారపు రవీందర్, నంది శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు. దేవస్థాన అభివృద్ధికి అందరి సహకారం అవసరమని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి కొనసాగుతుందని దేవస్థానం ప్రతినిధులు తెలిపారు.

## రాణీ రుద్రమ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న హనుమకొండ మహిళ ఉద్యోగినులు

**జిల్లా కలెక్టర్ చాహత్ బజ్ పాయ్**



**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

టీఎన్జీవో యూనియన్ అధ్యక్షులు జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అలంకార్ జంక్షన్ లోని టీఎన్జీవో భవన్లో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై ఆటపాటలతో సాంస్కృతిక కార్యకలాపాలతో సందడి చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ చాహత్ బజ్ పాయ్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా మహిళల్లో చైతన్యం ఎక్కువ అని రాణి రుద్రమదేవి, సమ్మక్క సారలమ్మ లక్షణాలను పూనికిపుచ్చుకున్నరనీ వారందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. హనుమకొండ జిల్లాను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించిన టీఎన్జీవో బాధ్యులను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బజ్ పాయ్ నీ ఉద్యోగులు పెద్ద ఎత్తున ఘనంగా సన్మానించారు. శ్రీమతి డాక్టర్ గోదా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలందరూ ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతిరోజు తమ ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని మరియు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. మహిళా ఉద్యోగినులు అందరికీ అంతర్జాతీయ దినోత్సవం మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నర్సంపేట మున్సిపల్ చైర్మన్ పెండం లక్ష్మి రామానంద్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా టీఎన్జీవో నేతలు తనను ఘనంగా సన్మానించినందుకు వారికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారినీ ఘనంగా సన్మానించడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇంత ఘనంగా మహిళా దినోత్సవ ఏర్పాట్లు చేసిన టీ ఎన్ జి ఓస్ నేతలను అభినందించారు. జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మరియు డాక్టర్ గోదా విష్ణువర్ధన్ రెడ్డి, పెండం లక్ష్మి రామానంద్ గార్లు వేడుకలకు వచ్చిన సందర్భంగా కృతజ్ఞతలు తెలియచేస్తూ వేడుకలకు విచ్చేసిన మహిళ సోదరీమణులకు అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న విజేతలు అందరికీ అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అద్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికిల రాజేష్, గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్, రాష్ట్ర నేతలు రాము నాయక్, లక్ష్మీప్రసాద్ ,టీఎన్జీవో మహిళా గౌరవ అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, పావని, జయంతి ,విజయలక్ష్మి,కళ్యాణి,జయంతి,మమత, శ్రీలత ,సరస్వతి, మంజుల, కల్పన, రజిత, నాగరాణి,కల్పన, రాజమౌళి ,సురేష్,రాజేష్ ఖన్నా,భగవాన్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి,రాజీవ్,భరత్,ప్రణయ్, అశోక్,అనూప్, పృధ్వి, నరేష్ లతో పాటు పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొని సందడి చేశారు.

## జగన్ ను ఎదుర్కోలేక చంద్రబాబు కుట్రపూరిత ఆరోపణలు చేస్తున్నారు: సజ్జల

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

వైసీపీ అధినేత జగన్ ను రాజకీయంగా ఎదుర్కోలేకే ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల లడ్డూ ప్రసాదంపై కుట్రపూరిత ఆరోపణలు చేస్తున్నారని సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు, కెమికల్స్ కలిపారంటూ చంద్రబాబు చేసిన ఆరోపణలు పచ్చి అబద్ధాలని సజ్జల కొట్టిపారేశారు. వైసీపీ హయాంలోనే తిరుమలలో అత్యున్నత ప్రమాణాలు కలిగిన క్వాలిటీ టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. మార్కెట్‌లో హెరిటేజ్ నెయ్యి ధర కంటే ఇందాపూర్, అమూల్ నెయ్యి ధరలు తక్కువగా ఉన్నాయని... కేవలం కొన్ని సంస్థలకు లబ్ధి చేకూర్చడానికే నెయ్యి కాంట్రాక్టుల విషయంలో చంద్రబాబు రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. నెయ్యి కాంట్రాక్టుల వెనుక భారీ ఆర్థిక కుంభకోణం దాగి ఉందని, దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని సజ్జల డిమాండ్ చేశారు.

# గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా ప్రారంభం

**మార్చి 8న నర్సంపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కార్యక్రమం ప్రారంభం.**

**జిల్లాలో 9,824 మంది బాలికలు గుర్తింపు**



**మార్చి 07 జైభీమ్ ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట)**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు సంబంధించిన హెచ్‌పీవీ (హెచ్ ప్ వి) వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని మార్చి 8న నర్సంపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రారంభించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు పత్రికాముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గౌరవ ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.వరంగల్ జిల్లాలో 14 సంవత్సరాలు పైబడి 15 సంవత్సరాల లోబడి ఉన్న మొత్తం 9,824 మంది బాలికలను గుర్తించినట్లు తెలిపారు. ఈ బాలికలకు దశలవారీగా హెచ్‌పీవీ టీకా అందజేయనున్నట్లు చెప్పారు.సోమవారం నుండి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వర్ధన్నపేట, ఎంజీఎం, సీకేఎం ఆసుపత్రుల్లో ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం దశలవారీగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కూడా ఈ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించి, కొన్ని నెలల తర్వాత దీన్ని రొటీన్ వ్యాక్సినేషన్‌గా అమలు చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షణలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నిర్వహించనున్నారు. ప్రజల్లో అవగాహన కల్పించి అర్హత కలిగిన కిషోర బాలికలకు వ్యాక్సిన్ వేయించేందుకు ప్రోత్సహిస్తామని తెలిపారు.ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అర్హత ఉన్న బాలికలకు వ్యాక్సిన్ వేయించి వారిని అనారోగ్యానికి గురి కాకుండా కాపాడాల్సిన బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు. రేపు జరగనున్న ప్రారంభ కార్యక్రమానికి సంబంధించి జీజీహెచ్ నర్సంపేటలో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

## ఇల్లందలో దావత్-ఏ-ఇఫ్తార్ విందు

**రంజాన్ పండుగ ఐక్యత, సోదరభావానికి ప్రతీక**

**వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు**



**మార్చి 07 జైభీమ్ ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట)**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం పరిధిలోని ఇల్లంద గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ చోటే ఆధ్వర్యంలో నిర్వహించిన దావత్-ఏ-ఇఫ్తార్ విందులో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్రత, త్యాగం, సహనం మరియు సేవా భావానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఉపవాస దీక్ష మనిషిలో నియంత్రణను పెంపొందించడంతో పాటు పరస్పర గౌరవం, సోదరభావాన్ని బలపరుస్తుందని అన్నారు. సమాజంలో అన్ని మతాల వారు పరస్పర గౌరవంతో, ఐక్యతతో జీవించాలనే సందేశాన్ని రంజాన్ పండుగ అందిస్తుందని తెలిపారు. దేశంలో మత సామరస్యాన్ని కాపాడుతూ అందరూ కలిసి ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇల్లంద కస్తూర్బా బాలికల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**విద్యార్థులతో మాట్లాడి సదుపాయాలపై ఆరా.**

**లోపాలుంటే వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశం.**







**మార్చి 07 జైభీమ్ ప్రతినిది:(వరంగల్ /వర్ధన్నపేట)**


వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద గ్రామంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శనివారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడిన ఎమ్మెల్యే వారికి అందుతున్న సదుపాయాలు, విద్యా పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు ఇంకా ఎలాంటి సదుపాయాలు అవసరమో తెలుసుకుని విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు మంచి విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.అలాగే పాఠశాలలో భోజనం, వసతి, తరగతి గదులు ఇతర సదుపాయాలను పరిశీలించిన ఆయన ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గజం భూమి కూడా పోనివ్వను, ధైర్యంగా ఉండండి

**పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**

**పార్టీలకు అతీతంగా పరిగి నియోజకవర్గ ప్రజలను కాపాడుకునే బాధ్యత నాది**

**మా భూములు మాకే కావాలి, మాకు ఎలాంటి పార్క్ వద్దు (కల్లాపూర్,రాపోల్ గ్రామస్తులు)**




**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

వికారాబాద్ జిల్లా పరిగి మండలం కల్లాపూర్, రాపోల్ గ్రామ భూ బాధితులకు అండగా ఉంటానాని, ప్రజల కోసం ఎవరితో అయినా కొట్లడడానికి అయినా సిద్ధంగా ఉంటానాని, ప్రజలను సంతోషంగా చూసుకునే కాంగ్రెస్ ప్రభుత్వం, ఈరోజు ప్రజల దగ్గర ఉన్న భూమిని దోచుకునే ఆలోచనలో ఉంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ బాధితుల తరుపున పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అండగా ఉంటానని హామి ఇచ్చారం. బలవంతంగా భూములను తీసుకునే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదు అని ప్రభుత్వానికి, అధికారులకు మహేష్ రెడ్డి ఏచ్చరించారు.

# మహిళా దినోత్సవానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశాలు**





**హన్మకొండ, 07 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నిర్వహించనున్న వేడుకలకు సమగ్ర ఏర్పాట్లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహట్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండలోని కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 9, 2026 సోమవారం సాయంత్రం 4 గంటల నుంచి హనుమకొండ బాలసముద్రంలోని కాళోజి కళా క్షేత్రంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచించారు. హనుమకొండ, జీడబ్ల్యూఎంసీ పరిధిలోని మహిళలు, మహిళా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళా శక్తిని ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ విభాగాల ప్రదర్శనలు, అవగాహన స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డీఆర్డీఏ, మెప్మా శాఖలు పరస్పర సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. మహిళలు, ఆర్పీలు, వీఐపీలు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశమున్నందున వేదిక అలంకరణ, విద్యుత్ దీపాలు, తాగునీరు, భద్రతా ఏర్పాట్లు తదితర సౌకర్యాలను సమగ్రంగా సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కుడా సీపీవో అజిత్ రెడ్డి, డీఆర్డీవో మేన శ్రీను, మెప్మా పీడీ జోనా, ఉపాధి కల్పన అధికారి మల్లయ్య, డీడబ్ల్యూవో విశ్వజ, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, షీ టీం ఇన్‌స్పెక్టర్ సుజాత, మెప్మా కోఆర్డినేటర్ రజిత రాణి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. మహిళా సాధికారతను మరింత బలోపేతం చేసేలా ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## రాజమండ్రి పర్యటనలో ఉన్న జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిశోర్ మక్వానాకు అస్వస్థత

**రాజమండ్రి, జై భీమ్ న్యూస్**

రాజమండ్రి పర్యటనలో ఉన్న జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిశోర్ మక్వానా ఈ మధ్యాహ్నం ఒక్కసారిగా అస్వస్థతకు గురికావడం స్థానికంగా ఆందోళన కలిగించింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా ఆయన ప్రస్తుతం రాజమండ్రిలో ఉన్నారు. రాజమండ్రిలోని ఓఎన్జీసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ మరియు ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఎస్సీల సంక్షేమంపై సమీక్షా సమావేశం నిర్వహిస్తుండగా ఆయనకు ఒక్కసారిగా వాంతులు అయ్యాయి. దీంతో అధికారులు సమావేశాన్ని నిలిపివేసి తక్షణమే స్పందించారు. వెంటనే ఆయనను సమీపంలోని డెల్టా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆయనకు ప్రాథమిక చికిత్స అందించి, వివిధ పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోందని వైద్య వర్గాలు వెల్లడించాయి.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీసులకు ఘన సన్మానం

**గోదావరిఖని ఏసీపీ కార్యాలయంలో వేడుకలు**

**మహిళల సేవలు అభినందనీయం: ఏసీపీ ఎం. రమేష్**



**గోదావరిఖని, 07 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని గోదావరిఖని ఏసీపీ కార్యాలయంలో మహిళా పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ ఎం. రమేష్ అధ్యక్షత వహించారు. మహిళా పోలీస్ అధికారులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం మహిళా సిబ్బందిని శాలువాలతో సన్మానించి వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా ఏసీపీ ఎం. రమేష్ మాట్లాడుతూ మహిళల్లో సంకల్పశక్తి, క్రమశిక్షణ, నిబద్ధత ఎక్కువగా ఉంటాయని, వారు ఏ రంగంలోనైనా ఉన్నత స్థానాలకు చేరుకోగలరని పేర్కొన్నారు. దేశంలోని అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని, సమాన హక్కులు, అవకాశాలు మహిళలకు ఉన్నాయని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్లలో రిసెప్షన్ విధులు, కోర్టు డ్యూటీ ఆఫీసర్ బాధ్యతలు, రైటర్ విధులు, పెట్రోలింగ్, బ్లూ కోట్స్, సైబర్ వారియర్స్ సేవలు, పాఠశాలలు మరియు కళాశాలల్లో షీ టీమ్స్ ద్వారా సైబర్ క్రైమ్‌లపై అవగాహన కార్యక్రమాలు, ముఖ్యమైన బందోబస్త్ విధులు వంటి పలు విభాగాల్లో మహిళా పోలీస్ అధికారులు సమర్థంగా విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. గృహహింస, వైవాహిక వివాదాల కేసుల్లో బాధిత మహిళలకు కౌన్సెలింగ్ అందిస్తూ మహిళా పోలీస్ అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. మహిళలు సాధిస్తున్న విజయాలు రాబోయే తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. మహిళా పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఏసీపీ హామీ ఇచ్చారు. మహిళా అధికారులు ధైర్యంగా ఉండి తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు, రామగుండం ఎస్సై సంధ్యారాణి, రామగిరి ఎస్సై దివ్య, గోదావరిఖని వన్ టౌన్ ఎస్సై అనూష తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో వ్యభిచార ముఠా అరెస్ట్

**సుమిత్రనగర్‌లో వ్యభిచార గృహాలపై యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీసుల దాడి**

**ఇద్దరు నిర్వాహకులు, ఇద్దరు విటుల అరెస్టు**

**ఇద్దరు మహిళలను ప్రభుత్వ హోమ్ కు తరలింపు**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ కూకట్‌పల్లి ప్రాంతంలో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాను యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీసులు పట్టుకున్నారు. సుమిత్రనగర్‌లోని వేర్వేరు అపార్ట్‌మెంట్లలో గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న పక్కా సమాచారంతో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఇద్దరు నిర్వాహకులతో పాటు ఇద్దరు విటులను పోలీసులు అరెస్టు చేశారు. మరో ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకుని ప్రభుత్వ హోమ్‌కు తరలించారు.




జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# మహిళా దినోత్సవం సందర్భంగా హెచ్‌పీవీ టీకా కార్యక్రమానికి శ్రీకారం

**ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి హనుమకొండ, సిహెచ్‌సి పరకాలలో ప్రారంభం**

**హన్మకొండ, 07 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

మార్చి 8, 2026 ఆదివారం మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ కార్యక్రమంలో భాగంగా 14 సంవత్సరాల బాలికలకు హెచ్‌పీవీ (పి.హెచ్.సి) టీకా కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు హనుమకొండ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య తెలిపారు. ఈ కార్యక్రమం గవర్నమెంట్ మేటర్నిటీ హాస్పిటల్ మరియు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కేంద్రాలలో గౌరవ ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారికంగా ప్రారంభం కానుంది. డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ మహిళల్లో సాధారణంగా కనిపించే ప్రాణాంతక వ్యాధి అయినప్పటికీ, హెచ్‌పీవీ టీకా ద్వారా దీన్ని సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ ముఖ్యమైన ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రారంభించడం గర్వకారణమని అన్నారు. దశలవారీగా జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పి.హెచ్.సిలు), పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (యూ.పి.హెచ్.సిలు)ల్లో కూడా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విస్తరించనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి 14 ఏళ్ల బాలికకు టీకా అందేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది గ్రామాలు, పాఠశాలలు, పట్టణ ప్రాంతాల్లో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి తల్లిదండ్రుల్లో చైతన్యం కల్పించనున్నట్లు తెలిపారు. అపోహలను తొలగిస్తూ బాలికల ఆరోగ్య రక్షణలో భాగస్వామ్యం కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మహిళల ఆరోగ్య పరిరక్షణలో హెచ్‌పీవీ టీకా కీలక పాత్ర పోషిస్తుందని, సమిష్టి కృషితో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్మూలన దిశగా ముందడుగు వేయవచ్చని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు.




## గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు 14 ఏళ్ల బాలికలకు హెచ్పీవీ వ్యాక్సిన్ తప్పనిసరి

**డా. కడియం కావ్య పిలుపు**




**హన్మకొండ, 07 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను పూర్తిగా నివారించేందుకు 14 సంవత్సరాల బాలికలకు ప్రభుత్వం అందిస్తున్న హెచ్పీవీ వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా వేయించాలంటూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన దిశా సమావేశంలో హెచ్పీవీ వ్యాక్సిన్‌కు సంబంధించిన అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా. కడియం కావ్య మాట్లాడుతూ, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ మహిళల్లో అధికంగా కనిపిస్తున్న ప్రమాదకర వ్యాధి అయినప్పటికీ, హెచ్పీవీ టీకా ద్వారా దానిని సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. యువతిలో అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలల స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. తల్లిదండ్రులు అపోహలను పక్కనబెట్టి తమ కుమార్తెల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వ టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో గౌరవ నగర మేయర్ గుండు సుధారాణి , గౌరవ శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య, శాసనసభ్యులు కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు , కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి , జిల్లా కలెక్టర్ చాహట్ బాజ్ పెయి , అడిషనల్ కలెక్టర్ ఎన్. రవి, డీఆర్‌డీవో మేన శీను, డీఎంహెచ్వో డాక్టర్ ఏ. అప్పయ్య, జిల్లా పరిషత్ సీఈవో తదితరులు పాల్గొన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి బాలికకు టీకా అందించేందుకు కార్యాచరణ రూపొందించినట్లు అధికారులు తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు, పోస్టర్ ప్రచారాలు, ఆరోగ్య శిబిరాలు నిర్వహించి విస్తృత ప్రచారం చేపడుతున్నామని వెల్లడించారు. మహిళల ఆరోగ్య పరిరక్షణలో హెచ్పీవీ వ్యాక్సిన్ కీలకమని, రాబోయే తరాలను క్యాన్సర్ ముప్పు నుంచి కాపాడేందుకు సమిష్టిగా కృషి చేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులు పిలుపునిచ్చారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రేవంత్‌రెడ్డి

**కామారెడ్డి మహిళలకు ఇందిరమ్మ ఇళ్లు**
**ఇళ్లు కట్టిస్తానని పాదయాత్రలో హామీ**
**సీఎం అయ్యాక ఇందిరమ్మ పథకం కింద గృహ నిర్మాణం**
**నేడు నూతన గృహప్రవేశం చేయనున్న లబ్ధిదారులు**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

రాజకీయ నాయకులు ఇచ్చే హామీలు కేవలం ఓట్ల కోసమే కాదని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరూపించారు. పీసీసీ అధ్యక్షుడి హోదాలో పాదయాత్ర చేస్తున్నప్పుడు ఇద్దరు నిరుపేద మహిళలకు ఇచ్చిన హామీని, ముఖ్యమంత్రి అయ్యాక గుర్తుంచుకుని నెరవేర్చారు. వారి సొంతింటి కలను సాకారం చేసి తన మాట నిలబెట్టుకున్నారు. 2023 మార్చి నెలలో రేవంత్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామానికి చేరుకుంది. ఆ సమయంలో భిక్కనూర్ లక్ష్మి, రాజమణి అనే ఇద్దరు మహిళలు ఆయనను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. భారీ వర్షాలకు తమ ఇళ్లు పూర్తిగా కూలిపోయాయని, నిలువ నీడ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కన్నీటిపర్యంతమయ్యారు. వారి దీనస్థితికి చలించిన రేవంత్, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇళ్లు కట్టించే బాధ్యత తనదని ఆనాడే భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి పాలనలో బిజీగా ఉన్నప్పటికీ, ఆ మహిళలకు ఇచ్చిన మాటను రేవంత్ మర్చిపోలేదు. ఈ విషయాన్ని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లి, వారికి ఇళ్లు మంజూరు చేయాలని ఆదేశించారు. షబ్బీర్ అలీ ప్రత్యేక చొరవ తీసుకుని, బాధితులకు 'ఇందిరమ్మ ఇళ్లు' మంజూరు చేయించారు. యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు పూర్తి చేయడంతో, ఆ మహిళలు శనివారం (నేడు) తమ నూతన గృహాల్లోకి అడుగుపెట్టనున్నారు. ఒక సాధారణ కార్యకర్తలా ఇచ్చిన హామీని సీఎం హోదాలో నిలబెట్టుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మల్లారెడ్డి గోల్డెన్ జూబ్లీ... కేసీఆర్ కు ఆహ్వానం

**బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఎమ్మెల్యే మల్లారెడ్డి భేటీ**
**ఎర్రవెల్లి నివాసంలో కేసీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందజేసిన మల్లారెడ్డి**
**మల్లారెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావును మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కుటుంబ సమేతంగా కలిశారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి వెళ్లిన మల్లారెడ్డి దంపతులు, తమ 50వ వివాహ వార్షికోత్సవ వేడుకకు హాజరు కావాల్సిందిగా ఆయనను ఆహ్వానించారు. ఈ నెల 19వ తేదీన జరగనున్న తమ గోల్డెన్ జూబ్లీ వేడుకకు సంబంధించిన ఆహ్వాన పత్రికను మల్లారెడ్డి దంపతులు.. కేసీఆర్ దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్, మల్లారెడ్డి దంపతులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కేసీఆర్‌ను కలిసిన వారిలో మల్లారెడ్డి కోడలు డాక్టర్ ప్రీతి రెడ్డితో పాటు ఇతర కుటుంబ సభ్యులు కూడా ఉన్నారు.

## తెలంగాణ అవినీతి నిరోధక శాఖ దాడుల్లో గజ్వేల్ తహసీల్దార్ అరెస్ట్

**కోట్ల రూపాయల అక్రమాస్తుల గుట్టురట్టు**



**సిద్ధిపేట జిల్లా, గజ్వేల్, 07 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

అధికార పదవిని దుర్వినియోగం చేసి కోట్ల రూపాయల అక్రమాస్తులు కూడబెట్టిన గజ్వేల్ మండల తహసీల్దార్ కమటం శ్రవణ్ కుమార్‌పై అవినీతి నిరోధక శాఖ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసింది. ఆదాయ వనరులకు మించిన ఆస్తుల కేసులో భాగంగా శనివారం నిర్వహించిన సోదాల్లో భారీ స్థాయిలో స్థిర, చరాస్తులు వెలుగులోకి వచ్చాయి. కరీంనగర్‌కు చెందిన ఈ అధికారి నివాసంతో పాటు మరో రెండు ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించిన ఏసీబీ అధికారులు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. సోదాల్లో కరీంనగర్ పట్టణంలో రెండు ఇళ్లు, ఆరు ఫ్లాట్లు కలిగిన ఒక అపార్ట్‌మెంట్, నాలుగు ఖాళీ స్థలాలు గుర్తించారు. ఈ స్థిరాస్తుల విలువ సుమారు రూ.2,47,33,540గా అంచనా వేశారు. చరాస్తుల పరంగా రెండు ద్విచక్ర వాహనాలు (రూ.1,60,000), ఒక నాలుగు చక్రాల వాహనం (సుమారు రూ.30 లక్షలు), బంగారు నగలు (రూ.4,20,000), గృహోపకరణాలు (రూ.15,66,000) గుర్తించగా, అదనంగా రూ.11,90,000 నగదు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం ఆస్తుల విలువ సుమారు రూ.4 కోట్లకు పైగా ఉంటుందని అధికారులు వెల్లడించారు. మార్కెట్ విలువ అధికారిక అంచనాల కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ పదవిని అడ్డంగా ఉపయోగించి అక్రమంగా ఆస్తులు కూడబెట్టినట్లు సోదాల్లో లభించిన పత్రాలు సూచిస్తున్నాయని అధికారులు తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయ నిర్బంధానికి తరలించారు. ఈ కేసులో మరిన్ని వివరాలు వెలికితీసేందుకు దర్యాప్తు కొనసాగుతోంది. ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేసినట్లయితే ప్రజలు అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నంబర్ 1064కు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## రాజ్యసభకు తెలంగాణ కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక ఏకగ్రీవం!

**పెద్దల సభకు అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి**
**స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ తిరస్కరణతో సులువైన ఎన్నిక**
**గడువు తర్వాత లాంఛనంగా ప్రకటించనున్న అధికారులు**


**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**




తెలంగాణ నుంచి ఖాళీగా ఉన్న రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక ఏకగ్రీవమైంది. ప్రముఖ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్‌రెడ్డిల ఎన్నిక లాంఛనంగా మారింది. బరిలో ఉన్న ఏకైక స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ తిరస్కరణకు గురికావడంతో వీరికి పోటీ లేకుండా పోయింది. రాజ్యసభ ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థికి 10 మంది ఎమ్మెల్యేలు మద్దతుగా ప్రతిపాదించాల్సి ఉంటుంది. స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన కాంతే సాయన్న నామినేషన్ పత్రాలకు తగినంత మంది ఎమ్మెల్యేల మద్దతు లేదని రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డి నిర్ధారించి, దానిని తిరస్కరించారు. మరోవైపు, తగిన సంఖ్యాబలం లేకపోవడంతో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఈ ఎన్నికలకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. దీంతో కాంగ్రెస్ అభ్యర్థులిద్దరే బరిలో మిగిలారు. నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 9వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు ఉంది. ఆ సమయం ముగిసిన వెంటనే, సింఘ్వీ, నరేందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు అధికారికంగా ప్రకటించి, ధ్రువీకరణ పత్రాలు అందజేస్తారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అయిన అభిషేక్ మను సింఘ్వీకి తెలంగాణ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించడం ఇది రెండోసారి. ఇక, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా, రాజకీయ వ్యూహకర్తగా పేరున్న వేం నరేందర్ రెడ్డి తొలిసారిగా పెద్దల సభలో అడుగుపెట్టనున్నారు.

## అనుకున్న లక్ష్యాన్ని సాధించిన అఖిలేష్

**తల్లిదండ్రుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాడు**
**తండ్రి కష్టానికి తల్లి కన్నీటి ఆనందభాష్పాలకు అరుదైన గౌరవం లభించింది**
**కొడుకు రూపంలోని గొప్పతనాన్ని ఆస్వాదిస్తున్న అఖిలేష్ తల్లిదండ్రులు**
**గుండు అఖిలేష్ కి ఘనంగా సన్మానించిన అడిషనల్ డీసీపీ, వేముల శ్రీనివాస్ ఆపరేషన్స్ ఏసీపీ సురేద్రనాథ్**





**హన్మకొండ జై భీమ్ న్యూస్:-**

ఆకాశమంత గొప్పతనాన్ని అందుకున్న గుండు అఖిలేష్ సమాజానికి ఎంతో ఆదర్శవంతమైన ప్రతిభను కనపరిచారని అడిషనల్ డీసీపీ వేముల శ్రీనివాస్ ఆపరేషన్ ఏసిపి సురేంద్రనాథ్ లు ఎంతగానో అభినందించారు.తండ్రి పడ్డ కష్టానికి తల్లి చూపించిన కఠోరమైన ప్రేమకు అఖిలేష్ లాంటి కుమారుడు అద్భుతమైన లక్ష్యాన్ని చేరుకోవడం సమాజగర్వానికి అంకితం ఇవ్వాల్సిందిగా అభినందించాలన్నారు.యువత సన్మార్గంలో నడుచుకుంటే ఎలాంటి అద్భుతమైన సత్ఫలితాలను సాధించగలరే ఎంతటి కష్టతరమైన లక్ష్యాలనైనా చేదించగలరో నేటి యువతకు గుండు అఖిలేష్ లాంటి యువకుడు ప్రధాన ఆదర్శంగా నిలిచిపోయారని అలాంటి యువకుడు మన వరంగల్ ముద్దుబిడ్డ కావడం మనకెంతో గర్వకారణం అన్నారు.వివరాలను పరిశీలించగా సివిల్స్ ఫలితాల్లో హనుమకొండ జిల్లా న్యూశాయంపేటకు చెందిన గుండు అఖిలేష్ 464ర్యాంకు సాధించారు. ఆయన తండ్రి శివకుమార్ భూపాలపల్లిలో ఇన్స్పెక్టర్ (ఏఆర్ఎస్సై)గా విధులు నిర్వహిస్తున్నారు. తల్లి సరస్వతి గృహిణి. ఇంటర్ వరకు వరంగల్లోనే విద్యాభ్యాసం చేశారు. ఐఐటీ ఖరగ్ పూర్ బీటెక్,ఎంటెక్ చేశారు. యూపీఎస్సీ పరీక్షల్లో 6వ సాధించి ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీస్ ఉద్యోగం సాధించారు. ఉద్యోగం చేస్తూనే సివిల్స్ కోసం ఇంటి వద్ద సిద్ధమయ్యారు. మూడుసార్లు రాయగా రెండుసార్లు ఇంటర్వ్యూ వరకు వెళ్లారు. నాలుగోసారి 464వ ర్యాంకుతో లక్ష్యాన్ని నెరవేర్చుకున్నారు. సివిల్స్ లో ఉద్యోగం సాధించిన అఖిలేష్ ని ఘనంగా సన్మానించినారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వేముల శ్రీనివాస్,ఆపరేషన్స్ ఏసీపీ సురేంద్రనాథ్,అడ్మిన్ ఆర్ ఐ.స్పర్జాన్ రాజ్, అపరేషన్స్ ఆర్.ఐ సింహాచలం శ్రీనివాస్, వెల్ఫేర్ ఆర్.ఐ సతీష్, వెల్ఫేర్ ఆర్.ఎస్.ఐ శ్రవణ్ కుమార్, ఏ.ఆర్.ఎస్.ఐ రవి. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ

**ఉత్తర్వులు జారీ చేసిన ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్**
**ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం**
**గతంలో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా పని చేసిన ఎర్రబెల్లి స్వర్ణ**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణను నియమించారు. ఈ మేరకు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎర్రబెల్లి స్వర్ణకు ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉంది. గతంలో ఆమె వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా పని చేశారు. 2002లో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికైన ఎర్రబెల్లి స్వర్ణ, నగరానికి మొట్టమొదటి మహిళా మేయర్‌గా సేవలు అందించారు. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా కూడా గతంలో బాధ్యతలు నిర్వర్తించారు. ఎర్రబెల్లి స్వర్ణను రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా నియమించడంతో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# పక్కా ప్లానింగ్ ఉంటే ఏదైనా సాధ్యమే: కరీనా కపూర్

**తల్లయ్యాక తన ప్రాధాన్యతలు మారాయన్న కరీనా కపూర్**
**రోజుకు 8 గంటలు మాత్రమే పని చేస్తానని వెల్లడి**
**పక్కా ప్లానింగ్ తో పిల్లల బాధ్యతను మేనేజ్ చేశానన్న కరీనా**
**తన భర్త పిల్లలను చూసుకున్నారని వెల్లడి**

బాలీవుడ్ టాప్ హీరోయిన్లు దీపికా పదుకొణె, కరీనా కపూర్ ఖాన్ తల్లయ్యాక కెరీర్‌ను, పిల్లల బాధ్యతలను ఎలా బ్యాలెన్స్ చేయాలనే విషయంపై భిన్నమైన అభిప్రాయాలను పంచుకోవడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. పని గంటల పరిమితిపై దీపికా చేసిన వ్యాఖ్యలు ఒకెత్తు అయితే, ప్లానింగ్ ఉంటే ఏదైనా సాధ్యమేనని కరీనా చెప్పడం మరో ఎత్తు. తల్లయ్యాక తన ప్రాధాన్యతలు మారాయని, రోజుకు 8 గంటలు మాత్రమే పని చేస్తానని దీపిక స్పష్టం చేశారు. కొత్తగా తల్లయిన వారికి చిత్ర పరిశ్రమ, కుటుంబం మద్దతుగా నిలవాలని ఆమె కోరారు. అయితే, ఈ నిబంధన వల్ల భారీ ప్రాజెక్టులైన 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్, ప్రభాస్-సందీప్ వంగా 'స్పిరిట్' వంటి సినిమాల నుంచి ఆమె తప్పుకోవాల్సి వచ్చిందని వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. కొందరు ఆమె నిర్ణయాన్ని సమర్థిస్తుంటే, మరికొందరు సినిమా మేకింగ్‌లో ఇది ఎప్పుడూ సాధ్యం కాదని విమర్శిస్తున్నారు. మరోవైపు కరీనా స్పందిస్తూ... 'ద బకింగ్‌హామ్ మర్డర్స్' షూటింగ్ కోసం లండన్‌లో 35 రోజులు ఉండాల్సి వచ్చినప్పుడు, పక్కా ప్లానింగ్‌తో పిల్లల బాధ్యతను మేనేజ్ చేశానని చెప్పారు. తను పనిలో ఉన్నప్పుడు భర్త సైఫ్ అలీ ఖాన్ ఇంట్లో పిల్లలతో ఉండి చూసుకున్నారని, ఇద్దరూ ఒకేసారి పని కోసం బయటకు వెళ్లకూడదనే నిబంధన పెట్టుకున్నామని తెలిపారు. షూటింగ్ మధ్యలో విరామం తీసుకుని ఇండియా వచ్చి పిల్లలతో గడిపేలా చిత్ర యూనిట్ సహకరించిందని, అన్నీ ముందుగానే ప్లాన్ చేసుకుంటే ఇబ్బంది ఉండదని ఆమె అభిప్రాయపడ్డారు. మొత్తానికి, దీపికా 'పని గంటల తగ్గింపు'ను కోరుతుంటే, కరీనా మాత్రం 'పరస్పర అవగాహన, ప్లానింగ్' తో ముందుకు వెళ్లవచ్చని సూచిస్తున్నారు.

# 'ఉస్తాద్ భగత్ సింగ్ 'డబ్బింగ్ షురూ చేసిన పవన్



హరీశ్ శంకర్ దర్శకత్వంలో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగవంతమయ్యాయి. తాజాగా శనివారం నాడు పవన్ కల్యాణ్ ఈ సినిమాకు సంబంధించిన డబ్బింగ్ పనులను ప్రారంభించారు. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడించింది. ప్రస్తుతం దర్శకుడు హరీశ్ శంకర్ పర్యవేక్షణలో నిర్మాణనంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సినిమాపై అంచనాలు పెంచేలా... ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అభిమానుల కోసం నేడు ఓ సర్ ప్రైజ్ అప్‌డేట్ కూడా ఇవ్వబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. వాస్తవానికి ఈ చిత్రాన్ని మార్చి 26న విడుదల చేయాలని భావించినప్పటికీ, వారం రోజులు ముందుగానే అంటే మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ఇటీవలే ప్రకటించారు. మరోవైపు, ఈ సినిమాకు ఇద్దరు అగ్ర సంగీత దర్శకులు పనిచేస్తుండటం విశేషం. పాటలకు దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా, నేపథ్య సంగీతం (బీజీఎం) బాధ్యతలను తమన్ స్వీకరించారు. రీల్స్ పంపడంలో జరిగిన జాప్యం, దేవిశ్రీ ప్రసాద్ ఇతర కమిట్మెంట్స్ కారణంగా ఆయన సమయాన్ని కేటాయించలేకపోవడంతో, పరస్పర అంగీకారంతోనే తమన్‌ను బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కోసం తీసుకున్నట్లు నిర్మాతలు వివరణ ఇచ్చారు. దేవిశ్రీ పాటలు, తమన్ నేపథ్య సంగీతంతో ఈ సినిమా అభిమానులకు సరికొత్త అనుభూతిని ఇస్తుందని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది.



# స్కార్ వేదికపై మరోసారి ప్రియాంక..

**ప్రజెంటర్‌గా అరుదైన గౌరవం**

గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా మరో అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. ప్రపంచ సినీ రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే అకాడమీ (ఆస్కార్) అవార్డుల ప్రదానోత్సవంలో ఆమె ప్రజెంటర్‌గా వ్యవహరించనున్నారు. ఈ విషయాన్ని ప్రియాంక స్వయంగా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఈ నెల 16న జరగనున్న 98వ అకాడమి పురస్కారాల వేడుకలో హాలీవుడ్ ప్రముఖులు రాబర్ట్ డౌనీ జూనియర్, విల్ ఆర్నెట్ వంటి వారితో కలిసి ప్రియాంక వేదికను పంచుకోనున్నారు. ఆమె ఆస్కార్ ప్రజెంటర్‌గా వ్యవహరించడం ఇది రెండోసారి. గతంలో 2016లోనూ ఆమె ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఇటీవల 95వ ఆస్కార్ వేడుకల్లో 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రంలోని 'నాటు నాటు' పాటను దీపికా పదుకొణె ప్రపంచ వేదికపై పరిచయం చేయగా, ఇప్పుడు మరోసారి ఓ భారతీయ నటి అకాడమీ వేదికపై మెరవనుండటం విశేషం. ఇటీవలే ప్రియాంక కే-పాప్ స్టార్ లీసాతో కలిసి గోల్డెన్ గ్లోబ్ అవార్డును కూడా ప్రదానం చేశారు. సినిమాల విషయానికొస్తే, ఆమె నటించిన 'ది బ్లఫ్' ఓటీటీలో మంచి ఆదరణ పొందింది. ప్రస్తుతం దర్శకుడు రాజమౌళి, మహేశ్ బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'వారణాసి' చిత్రంతో ప్రియాంక బిజీగా ఉన్నట్లు సమాచారం. కాగా, ఈ ఏడాది ఆస్కార్ బరిలో 'సిన్నర్స్' చిత్రం ఏకంగా 16 నామినేషన్లతో అగ్రస్థానంలో నిలిచింది.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM